# విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు



విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసబాబు తదితరులు

**గుంటూరు(విద్య)** : కార్పొరేట్ సంస్థ వీఈఈ టెక్నాలజీస్‌లో విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 27 మంది విద్యార్థులు జాబ్‌మేళాలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 200 మంది విద్యార్థులకు వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు.వారిలో 31 మందికి ఉద్యోగాలు రాగా ఇందులో 27 మంది తమ కళాశాల విద్యార్థులు ఉన్నారని వెల్లడించారు. విద్యార్థులను సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

ANDHRA JYOTHI – 10-03-17




విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు

# విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు

**పొన్నూరు (వడ్లమూడి), న్యూస్‌టుడే:** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో వీఈఈ టెక్నాలజీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 27 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు తెలిపారు. జిల్లాలో 31 మందికి ఉద్యోగాలు రాగా, అందులో 27 మంది తమ కళాశాల విద్యార్థులు ఉండటం తమకు గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

EENADU – 10-03-17

[signature] 10/03/2017

# 27 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**చేబ్రోలు :** విజ్ఞాన్ ఫార్మశీ కళాశాల విద్యార్థులు 27 మంది ప్రముఖ సంస్థ వీఈఈ టెక్నాలజీస్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసబాబు గురువారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మశీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వీఈఈ టెక్నాలజీ సంస్థ నిర్వహించిన ఉద్యోగ మేళాలో మొత్తం 31 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరిలో తమ కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యా



ర్థులను చైర్మన్, వైస్ చైర్మన్‌లు లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు తదితరులు అభినందించారు.

SAKSHI – 10-03-17